

## తి.మొ.(3-6-10), తి.మొ.(3-6-11)

### ప్రశ్నలు & జవాబులు

**125.** "పరతత్త్వ జ్ఞానం" తెలుసుకోవాలి అంటే ఉండవలసిన 5 విషయములు ఏమిటి?

**జ.** 1.సుకృతం,
2.శాస్త్రజ్ఞానం,
3.సదాచార్య ఉపదేశం,
4.భగవత్ నిర్హేతుక కటాక్షం,
5.అర్చావతారం యొక్క సౌలభ్యం గురించి తెలుసుకుని వుండాలి.

**126.** "విశ్లేషం" అంటే ఏమిటి?

**జ.** బాహ్య సంశ్లేషాన్ని అపేక్షించి, అది లభించక పోవుట చేత కలగిన దుఖం.

**127.** "సంశ్లేషం" అంటే ఏమిటి?

**జ.** ప్రత్యక్ష సమానాకార జ్ఞాన సాక్షాత్కారం.




**తి.మొ.(3-6) శెయ్యతామరై పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=bUvI0HQBO8s&list=PLaXO6I4dXRbmCaljwyToxslCfzNbM6eMX&index=1

**తి.మొ.(3-6) శెయ్యతామరై పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/watch?v=bUvI0HQBO8s&list=PLaXO6I4dXRbmCaljwyToxslCfzNbM6eMX

*1. పయిలుం శుడరొళి మూర్తియై । పంగయ క్కణ్ణనై ।
పయిల ఇనియ । నం పార్కడల్ శేరంద పరమనై ॥
పయిలుం తిరు ఉడై యార్ । యవరేలుం అవర్ కండీర్ ।
పయిలుం పిరప్పు ఇడై తోరు । ఎమ్మై ఆళుం పరమరే ॥ (2) 3187

2. ఆళుం పరమనై క్కణ్ణనై । ఆజి* ప్పిరాన్ తన్నై ।
తోళుం ఓర్ నాంగుడై । తూ మణివణ్ణన్ ఎమ్మాన్ తన్నై ॥
తాళుం తడ క్కైయుం కూప్పి । ప్పణియు మవర్ కండీర్ ।
నాళుం పిరప్పిడై తోరు । ఎమ్మై ఆళుడై నాదరే ॥

3. నాదనై జ్ఞాలముం వానముం ఏత్తుం । నరుం తుజా*య్
ప్పోదనై । పొన్ నెడుం శక్కరత్తు । ఎందై పిరాన్ తన్నై ॥
పాదం పణియ వల్లారై । ప్పణియ మవర్ కండీర్ ।
ఓదుం పిరప్పిడై దోరు । ఎమ్మై ఆళుడై యార్ గళే ॥

4. ఉడై ఆరంద ఆడైయన్ । కండి కైయన్ ఉడై నాణినన్ ।
పుడై ఆర్ పొన్ నూలినన్ । పొన్ ముడియన్ మర్ట్రుం పల్ గలన్ ॥
నడైయా ఉడై త్తిరునారణన్ । తొండర్ తొండర్ కండీర్ ।
ఇడై యార్ పిరప్పిడై తోరు । ఎమక్కు ఎం పెరుమక్కళే ॥

5. పెరు మక్కళ్ ఉళ్ళవర్ తం । పెరుమానై । అమరర్ గట్కు
అరుమై ఒజి*య । అన్రార్ అముదు ఊట్టియ అప్పనై ॥
పెరుమై పిదర్ట్రు వల్లారై । పిదర్ట్రు మవర్ కండీర్ ।
వరుమైయుం ఇమ్మైయుం । నమ్మై అళిక్కుం పిరాక్కళే ॥

6. అళిక్కుం పరమనై క్కణ్ణనై । ఆజి* ప్పిరాన్ తన్నై ।
తుళిక్కుం నరుం కణ్ణి । తూ మణి వణ్ణన్ ఎమ్మాన్ తన్నై ॥
ఒళి క్కొండ శోదియై । ఉళ్ళత్తు కొళ్ళు మవర్ కండీర్ ।
శలిప్పిన్రి ఆండు ఎమ్మై । శన్మ శన్మాంతరం కాప్పరే ॥

7. శన్మ శన్మాంతరం కాత్తు । అడియార్ గళై కొండుపోయ్ ।
తన్మై పెరుత్తి । తన్ తాళిణై క్కీజ్* కొళ్ళుం అప్పనై ॥
తొన్మై పిదర్ట్రు వల్లారై । పిదర్ట్రు మవర్ కండీర్ ।
నన్మై పెరుత్తు ఎమ్మై । తాళ్ ఉయ్య క్కొళ్ గిన్ర నంబరే ॥

8. నంబనై జ్ఞాలం పడై త్తవనై । త్తిరు మార్వనై ।
ఉంబర్ ఉలగినిల్ యార్క్కుం । ఉణర్ వరియాన్ తన్నై ॥
కుంబి నరకర్ గళ్ । ఏత్తువరేలుం అవర్ కండీర్ ।
ఎం పల్ పిరప్పిడై తోరు । ఎం తొజు* కులం తాంగళే ॥

9. కులం తాంగు శాదిగళ్ । నాలిలుం కీజ్* ఇజిం*దు । ఎత్తనై
నలందా నిలాద । శండాల శండాళర్ గళ్ ఆకిలుం ॥
వలం తాంగు శక్కరత్తు అణ్ణల్ । మణి వణ్ణర్కు ఆళెన్రు ఉళ్
కలందార్ । అడియార్ తం అడియార్ । ఎం అడిగళే ॥
10. అడియారంద వైయం ఉండు । ఆలిలై అన్న వశం శెయ్యుం ।
పడి ఆదుమిల్ కుజ*వి ప్పడి । ఎందై పిరాన్ తనక్కు ॥
అడియార్ అడియార్ తం । అడియార్ అడియార్ తమక్కు ।
అడియార్ అడియార్ తం । అడియార్ అడియోంగళే ॥
*11. అడియోంగు నూర్టువర్ వీయ । అన్రు ఐవర్కు అరుళ్ శెయిద
నెడియోనై । తెన్ కురుగూర్ । చడగోపన్ కుర్టెవల్ గళ్ ॥
అడియారంద ఆయిరత్తుళ్ । ఇవై పత్తు అవన్ తొండర్ మేల్
ముడివు । ఆరక్కర్ కిర్ కిల్ । శన్మం శెయ్యామై ముడియుమే ॥ (2) 3197

**తి.మొ.(3-7) పయిలుమ్ పాశురాలు**

## తి.మొ.(3-7) అవతారిక

### ప్రశ్నలు & జవాబులు

128. మన శ్రీవైష్ణవ సంప్రదాయానికి మరొక తిరునామమేమిటి?
జ. ఎంబెరుమానార్ దర్శనం.

129. అవతారిక వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?
జ. పిళ్ళైలోకాచార్యులు, ఎంబె రుమానార్లు.

130. శ్రీమద్రామాయణంలో భాగవత శేషత్వం కలిగిన వారు ఎవరు?
జ. శతృఘ్నాళ్వాణ్.

131. భాగవత ప్రావణ్యమును తెలిపే రెండు పదికములు ఏవి?
జ. (3 - 7) - పయిలుమ్ శుడరొళి, (8 -10) - నెడుమార్కడిమై.



**ప్రశ్నలు & జవాబులు**

132. ఈ పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావించిన కైంకర్యశ్రీ కలిగిన ముగ్గురు ఎవరు?

జ. ఈ పాశుర వ్యాఖ్యానం లో ప్రస్తావించిన కైంకర్య శ్రీ కలిగిన ముగ్గురు ఇళయాళ్వర్ (లక్షణో లక్షి సంపన్నః), విభీషణాళ్వాన్ (అంతరిక్ష గతః శ్రీమాన్ ), గజేంద్రాళ్వాన్( సతు నాగవర శ్రీమాన్).

133. స్వామి కూరత్తాళ్వాన్ల ధర్మపత్ని ఆణ్డాళమ్మగారు దేవతాంతర స్పర్శాదోషము తొలగుటకై _______ శ్రీపాదతీర్థము స్వీకరించేవారు.

జ. స్వామి కూరత్తాళ్వాన్లు ధర్మపత్నీ ఆండాళమ్మ గారు దేవతాంతర స్పర్శాదోషము తొలగుటకై తన కుమారుడైన పరాశర భట్టరు వారి శ్రీపాద తీర్థము స్వీకరించేవారు.

134. "శిరియార్" "పెరియోర్" అంటే ఎవరు?

జ. "శిరియోర్" అంటే భగవత్ కైంకర్యం చేసేవారు. "పెరియోర్" అంటే భాగవత్ కైంకర్యం చేసేవారు.

135. "అడియార్గళ్ వాళ్తి... అరఙ్గనగర్ వాళ్తి" అంటే ఏమిటి?

జ. అడియార్గల్ వాళ్తి అంటే భాగవతులందరూ సుఖంగా ఉండాలి. ఆరంగనగర్ వాళ్తి అంటే ఆశ్రీరంగ పట్టణం సుఖంగా ఉండాలి.



## తి.మొ.(3-7-1)

**ప్రశ్నలు & జవాబులు**

136. ఏ పూర్వాచార్యుల శేషప్రసాదంకై సాక్షాత్తు వరదరాజస్వామి, యతిరాజసార్వభౌములు ఆశపడ్డారు?

జ. తిరుక్కచ్చి నంబి గారి శేషప్రసాదం కై సాక్షాత్తు వరదరాజు స్వామి, యతిరాజసార్వభౌములు ఆశపడ్డారు.

137. ఎవరి ఆరోగ్యం కొరకై స్వామి పిన్బళగియ పెరుమాళ్ జీయర్ సుదర్శన హోమం చేసి, భాగవత శ్రీపాదతీర్థం స్వీకరించారు?

జ. నంబిళ్ళై గారి ఆరోగ్యం కొరకై పిన్బళగియ పెరుమాళ్ జీయర్ సుదర్శన హోమం చేసి భాగవత శ్రీపాదతీర్థమును స్వీకరించారు.

138. _______ని తమ భుజములపై అవగాహించుకున్న కారణంగా స్వామి లోకసారంగమహామునులకు ______ అని తిరునామము వచ్చింది.

జ. తిరుప్పాణాళ్వారుని తమ భుజములపై ఆవగాహించుకొన్న కారణంగా స్వామి లోకసారంగమహామునులకు ముని వాహనులు అని తిరునామము వచ్చింది.



# తి.మొ.(3-7-2)

**ప్రశ్నలు & జవాబులు**

139. "తాళుమ్ తడక్కైయుమ్ కూప్పి" అంటే ఏమిటి?

జ. "తాళుమ్ తడక్కైయుమ్ కూప్పి" అంటే కాళ్ళూ చేతులు ముడిచి నమస్కరించి, పాదాలు ముడుచుకోవటం అంటే వేరొకగతి లేక ఉండటం అదే "అనన్యగతత్వం". చేతులు ముడుచుకోవటం అంటే చేయగలిగినది ఏదీ లేకపోవటం అదే "ఆకించన్యత్వం".

140. ఎవరి ఆరోగ్యం కొరకై స్వామి పిన్బళగియ పెరుమాళ్ జీయర్ చరమపర్వనిష్ఠులకు స్వరూపము, ఉపాయము, ఉపేయము, స్వరూపవిరోధి ఏమిటి?

జ. చరమ పర్వనిష్ఠులకు స్వరూపము భాగవతశేషత్వము, ఉపాయము, ఉపేయము కూడా ఆచార్య అభిమానమే. స్వరూపవిరోధి భాగవతాపచారము.

141. స్వామి కూరత్తాళ్వాన్ల పట్ల అపచారపడి తదనంతరం క్షమించమని వేడినది ఎవరు?

జ. స్వామి కూరత్తాళ్వాన్ల పట్ల అపచారపడి తదనంతరం క్షమించమని వేడినది తదీయ శేఖరులు.

142. మన ఆధ్యాత్మిక ప్రయాణ వాహనానికి _______ అనే ఇంధనం అవసరం.

జ. మన ఆధ్యాత్మిక ప్రయాణవాహనానికి ఆచార్య అభిమానము అనే ఇంధనం అవసరం.



# తి.మొ.(3-7-2)

## ప్రశ్నలు & జవాబులు

**143.** పరమాత్మ భగవతపచారం అయినా సహిస్తాడు కానీ _______ సహించడు.

**జ.** పరమాత్మ భగవతాపచారమైనా సహిస్తాడు కాని ,భాగవతాపచారాన్ని సహించడు.

**144.** నేటి పాశుర వ్యాఖ్యానంలో (స్వాపదేశంలో కాదు) ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

**జ.** నేటి పాశుర వ్యాఖ్యానం లో ప్రస్తావించబడిన పూర్వచార్యులు స్వామి పరాశరభట్టరు వారు , స్వామి అనంతాళ్వాన్.

**145.** అనన్యగతిత్వము అంటే _______ శూన్యత్వము; ఆకిఞ్చన్యము అంటే _______ శూన్యత్వము.

**జ.** అనన్యగతీత్వము అంటే రక్షకాన్తరశూన్యత్వము. ఆకింఞ్న్యత్వము అంటే ఉపాయాంతర శూన్యత్వము.

**146.** ఏ గ్రంథంలో ప్రపన్నులకుండవలసిన ముఖ్యలక్షణాలు చెప్పారు? ఎన్ని? అవి ఏవి?

**జ.** "ప్రపన్న పరిత్రాణము" అనేగ్రంధం లో ప్రపన్నులకుండవలసీన 2 ముఖ్యలక్షణాలు చెప్పారు. అవి,

1. అనన్యగతిత్వము
2. ఆకించన్యత్వము.



## తి.మొ.(3-7-3)

### ప్రశ్నలు & జవాబులు

147. ఈ పాశురంలో ఏ భాగవతుల వైభవం తెలియచేసారు?


జ. ఈ పాశురంలో వనమాలికా విరాజితుడైన స్వామి ని దర్శించి ఆసౌందర్యమునకు వశపడినవారికి దాసులైన భాగవతుల వైభవం తెలియచేసారు.

148. స్వామి నఙ్జీయర్ గారి ఆజ్ఞ మేరకు స్వామి నమ్బిళ్ళై గారి వద్దకు తి.మొ. కాలక్షేపం కోసం వచ్చినవారు ఎవరు?

జ. స్వామి నంజీయర్ గారి ఆజ్ఞమేరకు స్వామి నంబిళ్ళై గారి వద్దకు తి:మొ కాలక్షేపం కోసం వచ్చిన వారు "పిళ్ళైయాత్తాన్" గారు.

149. ఆచార్యులైన స్వామి నఙ్జీయర్ గారి అనుపస్థితిలో (వారు లేనప్పుడు) ________ మరియు ________ ఒకరిపై ఒకరు ద్వేషంతో మాట్లాడుకొనేవారు కారు.

జ. ఆచార్యులైన స్వామి నంజీయర్ గారి అనుపస్థితిలో(వారు లేనప్పుడు) "వీరపిళ్ళై" మరియు "పాలిక్కై వాళి ప్పిళ్ళై" ఒకరిపై ఒకరు ద్వేషంతో మాట్లాడుకొనేవారుకారు.





THIRUVAIMOZHI
3-7 PAYILUM

భాగవతుల మధ్య అసూయ-ద్వేషాలు ఉండవచ్చా?
తోటి భాగవతులతో ఎలా నడచుకోవాలి??

పయిలుమ్ పదికంలో
తి.మొ.(3-7-3)పాశురంలో "భూమ్యాకాశాలలోని వారిచే స్తుతింపబడే నాథుడు, పరిమళభరిత తులసిమాలాలంకృతుడు, స్పృహణీయమై నిరవధిక భోగ్యమైన చక్రము ధరించిన ఉపకారకుడు అయిన నా స్వామి యొక్క శ్రీ పాదములను ఆశ్రయించినవారికి నమస్కరించువారు (భగవత్ భక్తుల దాసులు) కదా! శాస్త్రములలో చెప్పబడిన జన్మలన్నింటిలోను మమ్ములను పరిపాలించువారు" అంటూ ఆ వనమాలికి వశపడిన భాగవతుల వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.













TULASIMALANKRUTHUDU



UPAKARAKUDU
,CHAKRADHARI

SRIPADHALU



PASURAM 3




# తి.మొ.(3-7-3)

**ప్రశ్నలు & జవాబులు**

**150.** తి.మొ.(1-4) లో _______ విశ్లేషం వలన, _______ అవస్థను పొంది ఆళ్వార్లు దుఃఖించారు. తి.మొ.(2-4) లో _______ విశ్లేషం వలన, _______ అవస్థను పొంది ఆళ్వార్లు అతిశయించిన దుఃఖాన్ని పొందారు.

**జ.** తి.మొ(1-4) అమ్ శిఱైయ "భగవత" విశ్లేషము వలన నాయకి "(పిరాట్టి)" అవస్థను పొంది ఆళ్వార్లు దుఃఖించారు. తి.మొ(2-4) ఆడియాడిలో "భాగవత" విశ్లేషము వలన "తాయ్ మార్ (తల్లి)" అవస్థను పొంది ఆళ్వార్లు అతిశయించిన దుఃఖాన్ని పొందినారు.






THIRUVAIMOZHI
3-7 PAYILUM

భాగవతుల మధ్య అసూయ-ద్వేషాలు ఉండవచ్చా? తోటి భాగవతులతో ఎలా నడచుకోవాలి??




పయిలుమ్ పదికంలో
తి.మొ.(3-7-3)పాశురంలో "భూమ్యాకాశాలలోని వారిచే స్తుతింపబడే నాథుడు, పరిమళభరిత తులసిమాలాలంకృతుడు, స్పృహణీయమై నిరవధిక భోగ్యమైన చక్రము ధరించిన ఉపకారకుడు అయిన నా స్వామి యొక్క శ్రీ పాదములను ఆశ్రయించినవారికి నమస్కరించువారు (భగవత్ భక్తుల దాసులు) కదా! శాస్త్రములలో చెప్పబడిన జన్మలన్నింటిలోను మమ్ములను పరిపాలించువారు" అంటూ ఆ వనమాలికి వశపడిన భాగవతుల వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.










TULASIMALANKRUTHUDU






SRIPADHALU





UPAKARAKUDU
,CHAKRADHARI

PASURAM 3

**ప్రశ్నలు & జవాబులు**

151. "మార్వత్తుమాలై" అంటే అర్ధమేమిటి?

జ. "మార్వత్తుమాలై"అంటే. పరమాత్మ సౌందర్యాన్ని పెంపొందించే అభరణము వలె లక్ష్మీ దేవి ఉన్నదనిపిస్తుంది.అందుకే పరమాత్మ వక్షస్థల మాలికగా ఆతల్లిని ప్రస్తుతింతురు.

152. గీతాచార్యునిపరంగా ఎవరు ఉదారులు? (ఇచ్చేవారా? పుచ్చుకునేవారా?)


జ. గీతాచార్యుని పరంగా పుచ్చకునేవారు ఉదారులు.

153. "వరుమైయుమ్ ఇమ్మైయుమ్" అంటే ఏమిటి?

జ. "వరుమైయుమ్ ఇమైయుమ్" అంటే "వరుమైయుమ్" అంటే రాబోయేకాలం (పైలోకంలో) పొందే ఫలాలు.

154. భాగవతుల పట్లేగానీ, ఆచార్యుల పట్లేగానీ, పెరుమాళ్ళ పట్లేగానీ పూర్తి అభినివేశంతో గుణానుభవం చేసుకుని ఆనందభాష్పాలతో వారిని సేవిస్తే.. అదే వారికి నిజమైన _______.

జ. మన యొక్క అనంద భాష్పాలతో భాగవతుల పాదాలకు అభిషేకం చేయటం అదే వారికి నిజమైన తీర్థకైంకర్యము.



**ప్రశ్నలు & జవాబులు**

155. "శన్మశన్మాన్తరమ్ కాత్తు" అంటే ఏమిటి?

జ. "శన్మశన్మాన్తరమ్ కాత్తు" అంటే జన్మ జన్మల యందు జన్మ పరంపరలనుండి మనని కాపాడి రక్షించేవాడు.

156. "పంచాగ్ని విద్య"లోని 5అగ్నులు ఏమిటి?


జ. "పంచాగ్ని విద్య" లోని 5 అగ్నులు మేఘము, వర్షము, భూమి, పురుషుడు, స్త్రీ ఈ ఐదింటిని పంచాగ్నులుగా చెపుతతారు.

157. అర్చిరాదిమార్గంలో పయనించాలంటే జీవుడు శరీరాన్ని వదలి వెళ్ళేటప్పుడు ________ నాడి గుండా వెళ్ళాలి.

జ. అర్చిరాది మార్గంలో పయనించాలంటే జీవుడు శరీరము ను వదిలి వెళ్ళేటప్పుడు సుషుమ్న నాడి గుండా వెళ్ళాలి.

158. వైష్ణవులు అనబడడానికి ఉండవలసిన ముఖ్యలక్షణమేమిటి? (ట్యాగ్ లైన్).

జ. వైష్ణవులు అనబడటానికి ఉండవలసిన ముఖ్య లక్షణము ఏమనగా ఎదుటవారి దుఃఖము ను చూసి సహించలేకపోవటం.



# తి.మొ.(3-7-6), తి.మొ.(3-7-7)


## ప్రశ్నలు & జవాబులు

159. "వైష్ణవజనతో తేనె కహియే జే పీడ్ పరాయి జానే రే.. పరదుఃఖే ఉపకార్ కరేతో.. మన్ యే మన్ అభిమాన్ న ఆనేరే" ఈ పాట రాసింది ఎవరు?

జ. ఈ గుజరాతీ భజన గీతాన్ని ప్రఖ్యాత కవి నర్సీ మెహతా గారు రాసారు, దేశవ్యాప్తంగా బాగా ప్రాచుర్యంలోకి రావడానికి మహాత్మాగాంధీగారు ముఖ్యకారణంగా చెప్తారు.

**తి.మొ.(3-7) పయిలుమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=YDMWIxOrf0s&list=PLaXO6I4dXRbIxDd_RVEpNXkQiEpPDBsFa&index=1

**తి.మొ.(3-7) పయిలుమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/watch?v=YDMWIxOrf0s&list=PLaXO6I4dXRbIxDd_RVEpNXkQiEpPDBsFa



# తి.మొ.(3-7-8), తి.మొ.(3-7-9)

**ప్రశ్నలు & జవాబులు**

**160.** భగవద్భక్తులు _______లో ఉన్నా, వారు - వారి వంశమువారు కూడా మనకు పూజనీయులు అంటున్నారు 8వ పాశురంలో ఆళ్వార్లు.

**జ.** భగవద్భక్తులు కుంభీపాక నరకములో ఉన్నా వారు, వారి వంశమువారు కూడా మనకు పూజనీయులే అంటున్నారు.

**161.** 8వ పాశురంలో పరమాత్మ యొక్క _______కు వశపడినవారు మనకు ప్రభువులు అన్నారు.

**జ.** 8వ పాశురములో పరమాత్మ యొక్క శ్రియఃపతిత్వానికి వశపడినవారే మనకు ప్రభువులు అన్నారు ఆళ్వార్లు.

**162.** వివాహక్రమములెన్ని? అవి ఏవి?

**జ.** వివాహక్రమములు 3 రకములు క్రమ వివాహము, అనులోమ వివాహము, ప్రతిలోమ వివాహము.

**163.** "వలమ్త్తాజ్గ శక్కరత్తు అణ్ణల్" అంటే ఏమిటి?

**జ.** "వలమ్త్తాజ్గ శక్కరత్తు అణ్ణల్ " అంటే కుడి చేతియందు చక్రాయుధము ధరించినవాడు ఆళ్వార్, ఎమ్బెరుమానార్, జీయర్, ఆచార్య.




తి.మొ.(3-7-8)పాశురంలో "రక్షకుడని విశ్వసింపబడువాడు, జగత్తును సృష్టి చేసినవాడు, ఊర్ధ్వలోకాలలో ఉన్నవారు ఎంత జ్ఞానవంతులైనప్పటికీ తన వైభవం తెలుసుకొనుటకు దుర్లభమైనవాడు అయిన ఆ శ్రియఃపతిని స్తుతించిన వారే కదండీ! వారు కుంభీపాకనరకంలో ఉన్నప్పటికీ.. మాకు అన్ని జన్మలయందును నమస్కరింప దగిన వంశము కలవారు" అంటూ ఆ పరమాత్మ యొక్క శ్రియఃపతిత్వమునకు వశపడిన భక్తుల వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(3-7-9)పాశురంలో "సంతానములకు ఆధారభూతులైన బ్రాహ్మణాది జాతులు నాలుగింటిలోను క్రింద అయి, ఎంతమాత్రము జ్ఞానము లేని నిహీనులకంటే నిహీనులైననూ,... 'తన కుడిశ్రీహస్తమందు చక్రమును ధరించిన మణివర్ణుడైన ఆ స్వామికి దాసులము'.. అని మనసారా ఎవరైతే తలచెదరో.. వారి దాసులకు దాసులే మాకు ప్రభువులు" అంటూ చక్రధారి అయిన స్వామియొక్క సౌందర్యమునకు వశపడిన భగవద్భక్తుల వైభవాన్ని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



# తి.మొ.(3-7-10), తి.మొ.(3-7-11)

## ప్రశ్నలు & జవాబులు

164. 10వ పాశురంలో పరమాత్మ యొక్క _______కు వశపడిన భగవద్భక్తులకు చిట్టచివరి దాసుడను అన్నారు ఆళ్వార్లు.

జ. 10వ పాశురములో పరమాత్మ యొక్క అఘటితఘటనా సామర్థ్యమునకు వశపడిన భగవద్భక్తులకు చిట్ట చివరి దాసుడను అన్నారు.

165. _______లో పరమాత్మ సర్వాధికుడు, _______లో తాము చిట్టచివరివారమని చెప్పారు ఆళ్వార్లు.

జ. శేషిత్వం లో పరమాత్మ సర్వాధికుడు, దాససామ్రాజ్యములో తాము చిట్టచివరి వారమని చెప్పారు ఆళ్వార్లు.

166. తి.మొ. ప్రబంధము వలె పాదబంధము మొదలగు కవితా లక్షణములు పరిపూర్ణంగా ఉన్నవి వేదాలలో _______, ఇతిహాసాలలో _______.

జ. తి.మొ. ప్రబంధము వలె పాదబంధము మొదలగు కవితా లక్షణములు పరిపూర్ణంగా ఉన్నవి వేదాలలో ఋగ్వేదము, ఇతిహాసాలలో శ్రీరామాయణం.

167. ఈ పదికం సేవించినవారికి కలుగు ఫలితమేమిటి?

జ. ఈ తి. మొ. మనసారా సేవస్తే భఖవద్భక్తులకు దాసులమనే నమ్మకాన్ని తగ్గించే జన్మలతో సంబంధం పోగొడుతుంది.



*1. ముడియానే। మూ ఉలగుం తొాజు*దు ఏత్తుం శీర్
అడియానే। ఆజ్* కడలై కడైందాయ్। పుళ్ ఊర్
కొడియానే॥ కొండల్ వణ్ణా। అండ త్తుంబరిల్
నెడియానే। ఎన్ను కిడక్కుం। ఎన్ నెంజమే॥ (2) 3198
2. నెంజమే నీళ్ నగరాగ । ఇరుంద ఎన్
తంజనే। తణ్ ఇలంగైక్కు। ఇరైయై చెర్ట్ర
నంజనే॥ జ్ఞాలం కొళ్వాన్। కురళాగియ
వంజనే। ఎన్ను మెపోప్పదుం। ఎన్ వాశగమే॥
3. వాశగమే ఏత్త అరుళ్ శెయ్యుం। వానవర్ తం
నాయగనే। నాళ్ ఇళం తింగళై। కోళ్ విడుత్తు॥
వేయగంపాల్ వెణ్ణెయ్ తొాడు ఉండ। ఆనాయర్
తాయవనే। ఎన్ను తడవుం। ఎన్ కైగళే॥
4. కైగళాల్ ఆర। తొాజు*దు తొాజు*దు ఉన్నై!
వైగలుం మాత్తిరై పోప్పదుం। ఓర్ వీడిన్ని॥
పైకొళ్ పాంబేరి। ఉరై పరనే। ఉన్నై
మెయ్ కొళ్ళ క్కాణ। విరుంబు మెన్ కణ్ గళే॥

5. కణ్ గళాల్ కాణ। వరుంగొళ్ ఎన్ను ఆశైయాల్।
మణ్ కొండ వామనన్। ఏర మగిజుం*దు శెల్॥
పణ్ కొండ పుళ్ళిన్। శిరగు ఒళి పావిత్తు।
తిణ్ కొళ్ళ ఓర్కుం। కిడందు ఎన్ శెవిగళే॥
6. శెవిగళా లార। నిన్ కీర్తి క్కని ఎన్నుం
కవిగళే। కాలప్పణ్ తేన్। ఉరై ప్పత్తుర్ట్ర॥
పువి ఇన్మేల్ । పొన్నెడుం శక్కరత్తు ఉన్నై యే।
అవి విని ఆదరిక్కుం। ఎన దావియే॥
7. ఆవియే ఆరముదే। ఎన్నై ఆళుడై।
తూవి ఆం పుళ్ ఉడైయాయ్। శుడర్ నేమియాయ్॥
పావియేన్ నెంజం। పులంబ ప్పలకాలుం।
కూవియుం కాణ పెర్ట్రిన్। ఉన కోలమే॥
8. కోలమే తామరై కణ్ణదు। ఓర్ అంజన
నీలమే। నిన్ను ఎనదావియై। ఈర్ గిన్ర
శీలమే॥ శెన్ను శెల్లాదన। మున్నిలాం
కాలమే। ఉన్నై ఎన్నాళ్। కండు కొళ్వనే॥

9. కొళ్వన్ నాన్ మావలి । మూవడి తాఎన్ర
కళ్వనే । కంజనై వంజిత్తు । వాణనై
ఉళ్వన్ మై తీర ॥ ఓరాయిరం తోళ్ తుణిత్త ।
పుళ్ వల్లాయ్ । ఉన్నై ఎంజాన్రు పొరుందు వనే ॥
10. పొరుందియ మా మరుది నిడై పోయ । ఎం
పెరుంద గాయ్ । ఉన్ కజ*ల్ కాణియ । పేదుర్తు ॥
వరుంది నాన్ । వాశగ మాలై కొండు । ఉన్నైయే
ఇరుం దిరుందు । ఎత్తనై కాలం పులంబు వనే ॥
*11. పులంబు శీర్ । పూమి అళంద పెరుమానై ।
నలం కొళ్ శీర్ । నల్ కురుగూర్ శడగోపన్ ॥ శొల్
వలం కొండ ఆయిరత్తుళ్ । ఇవైయుం ఓర్ పత్తు ।
ఇలంగు వాన్ । యావరుం ఏరువర్ శొన్నాలే ॥ (2) 3208

## తి.మొ.(3-8) ముడియానే పాశురాలు

# తి.మొ.(3-8) అవతారిక, తి.మొ.(3-8-1)

**ప్రశ్నలు & జవాబులు**

168. అవతారికలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?
జ. అవతారిక లో ప్రస్తావించిన పూర్వాచార్యులు "మిళకాళ్వాన్" గారు.

169. ఆళ్వార్ల వలె భాగవతులతో కూడి ఉన్నప్పటికీ పరమాత్మను సేవించాలని ________ తపించారు. (శ్రీమద్రామయణం నుండి)
జ. ఆళ్వార్ల వలె భాగవతులతో కూడి ఉన్నప్పటికీ పరమాత్మ ను సేవించాలని సుమంత్రుడు తపించాడు.

170. "చక్షుశ్రవాః" అని _______కు మరొక పేరు.
జ. "చక్షుశ్రవము" అని పాముల కు మరొక పేరు.

171. మనసులోని భావములను బయల్పరిచే చైతన్య ప్రసరణద్వారాలు _______.
జ. మనస్సు లోని భావములను బయల్పరిచే చైతన్య ప్రసరణద్వారములు మన ఇంద్రియాలు.

**తి.మొ.(3-8) ముడియానే పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=r1pgBoB2cJc&list=PLaXO6I4dXRblVfkRyFvcm4_bHFGuR54ZE&index=1

**తి.మొ.(3-8) ముడియానే పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/watch?v=r1pgBoB2cJc&list=PLaXO6I4dXRblVfkRyFvcm4_bHFGuR54ZE



## తి.మొ.(3-8-2), తి.మొ.(3-8-3), తి.మొ.(3-8-4)

**ప్రశ్నలు & జవాబులు**

**172.** జీవాత్మ లక్షణము, పరమాత్మ లక్షణము ఏమిటి?

**జ.** జీవాత్మ లక్షణము పరమాత్మ ను సేవించటం , పరమాత్మ లక్షణము ఆశ్రితుల సేవలను స్వీకరించటం.

**173.** పరాత్పరుడు శ్రీమన్నారాయణుడే అని ఎలా చెప్తాము?

**జ.** పరాత్పరుడు శ్రీమన్నారాయణుడే అనటానికి పుండరీకాక్షత్వం, శ్రియఃపతిత్వం, గరుడవాహనత్వం, అనంతశయనత్వం ముఖ్య లక్షణాలు.

**174.** 3వ పాశురంలో పరమాత్మ యొక్క ఏ అవతారం గురించి అనుగ్రహించారు? ఏ చేష్టితము?

**జ.** 3వ పాశురములో పరమాత్మ యొక్క శ్రీకృష్ణ అవతారం గురించి అనుగ్రహించారు. నవనీత చౌర్యం చేష్టితం గురించి చెప్పారు.

**175.** పరమాత్మను ఆశ్రయించే రెండు రకాలవారు ఎవరు?

**జ.** పరమాత్మ ను ఆశ్రయించేవారు 2 రకములు

1.అన్యప్రయోజనులు
2.అనన్య ప్రయౌజనులు.



## తి.మొ.(3-8-5), తి.మొ.(3-8-6), తి.మొ.(3-8-7)

**ప్రశ్నలు & జవాబులు**

**176.** మన స్వరూపమేమిటి? పరమాత్మ స్వరూపమేమిటి?

**జ.** పరమాత్మయే ఉపాయమని విశ్వసించి స్వప్రయత్నమేమియును చేయక ఉండుటయే మన స్వరూపము, ఆశ్రితుల రక్షణ విరోధాలను తొలగించడం పరమాత్మ స్వరూపము.

**177.** ఆళ్వార్లను నిలువనీయకుండా చేసేది ఏమిటి?

**జ.** ఆళ్వార్ల ను నిలవనీయకుండా చేసినది పరమాత్మ యొక్క దివ్యమంగళ సౌందర్యం.

**178.** 5వ పాశురంలో పరమాత్మను ఏమని సంభోదించారు?

**జ.** 5వ పాశురంలో పరమాత్మను మణ్ కొణ్డ వామనన్ - భూమిని స్వీకరించిన వామనుడు అని సంభోదించారు.

**179.** 6వ పాశురంలో ఆళ్వార్ల యొక్క ఏ ఇంద్రియం చక్రధారిని సేవించాలని ఆశపడుతుంది?

**జ.** 6వ పాశురంలో ఆళ్వార్ల యొక్క చెవులు చక్రధారిని సేవించాలని ఆశపడుతుంది.



## తి.మొ.(3-8-8), తి.మొ.(3-8-9)

**ప్రశ్నలు & జవాబులు**

180. కాలాన్ని శాసించేవారెవరు?
జ. కాలాన్ని శాసించెవారు శ్రీమన్నారాయణుడు (కాలస్య నారాయణ).

181. మనం ఎవరిని ఆశ్రయిస్తే పరిపూర్ణ రక్షణ లభిస్తుంది?
జ. మనము పరమాత్మ శ్రీమన్నారాయణుడిని ఆశ్రయిస్తే పరిపూర్ణ రక్షణ లభిస్తుంది.

182. 8వ పాశురంలో పరమాత్మ తిరునేత్ర సౌందర్యమును, తిరుమేని వర్ణమును వివరించే పాశుర పదములు వ్రాయండి.
జ. 8వ పాశురంలో పరమాత్మ తిరునేత్రసౌందర్యమును, తిరుమేని వర్ణమును సూచించే పాశురపదాలు కోలమే - పరమ సుందరుడా, తామరైక్కణ్ణతు - పద్మముల వంటి తిరునేత్రములు కలవారు, ఓర్ అఙ్ఞనమ్ - అద్వితియమైన కాటుక వర్ణము వంటి నల్లని, నీలమే - శ్యామలమైన తిరుమేని వర్ణము గలవారు.

183. 9వ పాశురంలో శ్రియఃపతి యొక్క ఆశ్రితరక్షణ తెలిపే _______ అవతారం, విరోధినిరసనను తెలిపే _______ అవతారం, _______ భుజాలను ఛేదించుట తెలిపారు ఆళ్వార్లు.
జ. 9వ పాశురంలో శ్రియఃపతి యొక్క ఆశ్రిత తెలిసే వామనావతారము,విరోధి నిరసనను తెలిపే శ్రీకృష్ణావ తారము బాణాసురుని భుజాలను ఛేదించుట తెలిపారు ఆళ్వర్లు.



## తి.మొ.(3-8-10), తి.మొ.(3-8-11)

**ప్రశ్నలు & జవాబులు**

**184.** మనమెటువంటివారము? దేవతలెటువంటివారు? (ఇరువురికి) సర్వస్వామి ఎవరు?

**జ.** మనము అన్యశేషత్వము కలిగిన వారము,దేవతలు స్వస్వాతంత్ర్యము కలిగిన వారు ఇరువురికి సర్వస్వామి శ్రీమన్నారాయణుడు.

**185.** ఆళ్వార్లు 11వ పాశురంలో పరమపదం ఎవరికి వస్తుంది అని అనుగ్రహించారు?

**జ.** ఆళ్వార్లు 11వ పాశురంలో మూడియానే అనే పదికము అర్థం తెలియకపోయినా శబ్దశక్తిచేతనే పఠించినవారికి పరంపదము వస్తుంది అని అనుగ్రహించారు ఆళ్వార్లు.

**186.** 10వ పాశురంలో "వరున్ది నాన్" అనడంలో ఆళ్వార్లు "నేను" అంటూ ప్రస్ఫుటంగా చెప్పడంలో అంతరార్థమేమిటి?

**జ.** 10వ పాశురంలో "వరున్ది నాన్" అనడంలో ఆళ్వార్లు పరమాత్మ యొక్క శ్రీపాదములను పట్టిన. నేను అమూల్యమైన విషయాన్ని పొందలేక పోవడం వలన దుఃఖము ఎక్కువగా ఉంది.

**187.** 10వ పాశురంలో ఆళ్వార్లు ఏమి దర్శించాలని తపించారు?

**జ.** 10వ పాశురంలో ఆళ్వార్లు యమళార్జున భంజన చేసిన పరమాత్మ యొక్క పాదపద్మ సౌందర్యము దర్శించాలని తపించారు.



# తి.మొ.(3-9) శొన్నాల్ విరోదమ్ పాశురాలు

*1. శొన్నాల్ విరోదం ఇదు । ఆగిలుం శొల్లువన్  కేణ్మినో ।
ఎన్నావిల్ ఇన్ కవి । యానొరు వర్కుం కొడుక్కిలేన్ ॥
తెన్నా దెనా వెన్రు । వండు మురల్ తిరువేంగడత్తు ।
ఎన్నానై ఎన్నప్పన్ । ఎంబెరుమాన్  ఉళనాగవే ॥ (2)  3209
2. ఉళనాగవే ఎణ్ణి । తన్నై ఒన్రాగ త్తన్ శెల్వత్తై ।
వళనా మదిక్కుం । ఇమ్మా నిడత్తై కవిపాడి ఎన్ ॥
కుళనార్ కజ*ని శూజ్* । కణ్ణన్ కురుంగుడి మెయిమ్మైయే ।
ఉళనాయ ఎందైయై । ఎందై పెమ్మానై ఒజి*యవే ॥
3.  ఒజి*వు ఒన్రిల్లాద  । పల్ ఊజి* తోరూజి*  నిలావ । పోం
వజి*యై తరుం । నంగళ్ వానవర్ ఈశనై నిర్క పోయ్ ॥
కజి*య మిగ నల్ల । వాన్ కవి కొండు పులవీర్ గాళ్ ।
ఇజి*య క్కరుది । ఓర్ మానిడం పాడల్  ఎన్నావదే ॥
4. ఎన్నావదు ఎత్తనై నాళైక్కు పోదుం । పులవీర్ గాళ్ ।
మన్నా మనిశరై ప్పాడి । పడైక్కుం పెరుం పొరుళ్ ॥
మిన్నార్ మణిముడి । విణ్ణవర్ తాదైయై ప్పాడినాల్ ।
తన్నాగవే కొండు । శన్మం శెయ్యా మైయుం కొళ్ళుమే ॥

5. కొళ్ళుం పయన్ ఇల్లై । కుప్పై కిళర్ తన్న శెల్వత్తై ।
వళ్ళల్ పుగజం*దు । నుం వాయ్ మై ఇజ*క్కుం పులవీర్ గాళ్ ॥
కొళ్ళ కురై విలన్ । వేండిర్టెల్లాం తరుం కోదిల్ । ఎన్
వళ్ళల్ మణి వణ్ణన్ తన్నై । క్కవిశొల్ల వమ్మినో ॥
6. వమ్మిన్ పులవీర్ । నుం మెయ్ వరుత్తి కై శెయిదు ఉయ్ మ్మినో ।
ఇమ్మన్ ఉలగినిల్ శెల్వర్ । ఇప్పోదు ఇల్లై నోక్కినోం ॥
నుం ఇన్ కవికొండు । నుమ్ ను మిట్టా దైవం ఏత్తినాల్ ।
శెమ్మిన్ శుడర్ ముడి । ఎన్ తిరు మాలుక్కు చ్చేరుమే ॥
7. శేరుం కొడై పుగజ్* । ఎల్లై ఇలానై । ఓరాయిరం
పేరు ఉడైయ పిరానై అల్లాల్ । మర్ట్రు యాన్ గిలేన్ ॥
మారియనై యగై । మాల్వరై ఒక్కుం తిణ్ తోళ్ ఎన్రు ।
పారిల్ ఓర్ పర్ట్రైయై । పచ్చై ప్పశుం పొయ్ గళ్ పేశవే ॥
8. వేయిన్ మలిపురై తోళ్ । పిన్నైక్కు మణాళనై ।
ఆయ పెరుం పుగజ్* । ఎల్లై ఇలాదన పాడిప్పోయ్ ॥
కాయం కజి*త్తు । అవన్ తాళిణై క్కీజ్* పుగుం కాదలన్ ।
మాయ మనిశరై । ఎన్ శొల్ల వల్లేన్ ఎన్ వాయ్ కొండే ॥

9. వాయ్ కొండు మానిడం పాడ వంద । కవియే నల్లేన్ ।
ఆయ్ కొండ శీర్ వళ్ళల్ । ఆజి* ప్పిరాన్ ఎనక్కే ఉళన్ ॥
శాయ్ కొండ ఇమ్మైయుం శాదిత్తు । వానవర్ నాట్టైయుం ।
నీ కండు కొళ్ ఎన్రు । వీడుం తరుం నిన్రు నిన్రే ॥
10. నిన్రు నిన్రు పలనాళ్ ఉయిక్కుం । ఇవ్వుడల్ నీంగి ప్పోయ్ ।
శెన్రు శెన్రు ఆగిలుం కండు । శన్మం కజి*ప్పాన్ ఎణ్ణి ॥
ఒన్రి ఒన్రి ఉలగం పడైత్తాన్ । కవియాయి నేర్కు ।
ఎన్రు మెన్రుం ఇని । మర్ట్రొరువర్ కవి ఏర్కుమే ॥
*11. ఏర్కుం పెరుం పుగజ్* । వాఁసవర్ ఈశస్ కణ్ణస్ తసక్కు ।
ఏర్కుం పెరుం పుగజ్* । వణ్ కురుగూర్ చడగోపన్ శొల్ ॥
ఏర్కుం పెరుం పుగజ్* । ఆయిరత్తుళ్ ఇవైయుం ఓర్ పత్తు ।
ఏర్కుం పెరుం పుగజ్* । శొల్ల వల్లార్కు ఇల్లై శన్మమే ॥ (2) 3219

# తి.మొ.(3-9-1) అవతారిక, తి.మొ.(3-9-1)

## ప్రశ్నలు & జవాబులు

188. ఇప్పటివరకు అయిన ఉపదేశ పాశురముల దశకములు ఏవి?

జ. ఇప్పటి వరకు అయిన ఉపదేశపాశురముల పదికములు(1)1-2 వీడుమిన్, (2)2-2తిణ్ణన్ వీడు, (3)2-10కిళరొళి, (4)3-9 శొన్నాల్ విరోతమ్.

189. ఈ పాశురంలో శ్రవణం యొక్క ప్రాముఖ్యాన్ని తెలిపే పదమేది?

జ. ఈ పాశురము లో శ్రవణం యొక్క ప్రాముఖ్యాన్ని తెలిపే పదం కేణ్మిన్-వినుట.

190. మనం ఎవరిని స్తుతించాలి? ఎవరి మీద కవిత్వం చెప్పాలి?

జ. మనము సకల గుణాలు కలిగిన పరమాత్మ శ్రీమన్నారాయణ డుని స్తుతించాలి ఆయనమీదనే కవిత్వం చెప్పాలి (సర్వం వ్యాప్తి నారయణ).

191. ఈ పాశురంలో ఆళ్వార్లు ఏ అర్చామూర్తిని కీర్తించమంటున్నారు? ఆళ్వార్లు ఏమని కీర్తిస్తున్నారు? (పాశురపదాలు వ్రాయండి).

జ. ఈ పాశురము లో ఆళ్వార్లు తిరుమలలో వేంచేసియున్న తిరు వేంగడమూడియాన్ ని కీర్తించమంటున్నారు ఆళ్వార్లు ఆ స్వామిని ఎన్న ప్పన్ - నాఉపకారకుడు, ఎమ్బెరుమాన్ - నాస్వామియైన శ్రియఃపతి, ఎన్నానై-నానిర్వాహకుడు అని కీర్తస్తున్నారు.



# తి.మొ.(3-9-2), తి.మొ.(3-9-3)

## ప్రశ్నలు & జవాబులు

192. 2వ పాశుర వ్యాఖ్యానంలో ఉటంకించిన పూర్వాచార్యుల తిరునామములు వ్రాయండి.

జ. 2వ పాశుర వ్యాఖ్యానంలో ఉటంకించిన పూర్వాచార్యుల తిరునాములు ఆకరిక్కాల్ శోళబ్రహ్మారాయులు, నంజీయరుగారు, నంబిళ్ళగారు.

193. "కణ్ణన్ కుఱుఙ్గుడి" అంటే రెండు అర్ధములు తెలుపండి.

జ. "కణ్ణన్ కుఱుఙ్గుడి" అంటే మొదటి అర్థం కణ్అంటే వైశాల్యం, నన్ అంటే మంచి విశాలమైన మనోహరమైన తిరుక్కురుంగుడిలో వేంచేసి ఉన్నాడు స్వామి రెండవ అర్థం శ్రీకృష్ణుడు నాది అని అభిమానించే ఊరది.

194. 3వ పాశురంలో మొదటి పాదములో _______ మార్గమును తెలియచేసారు.

జ. 3వ పాశురంలో మొదటి పాదములో "అర్చిరాది" మార్గమును తెలియచేసారు.

195. 3వ పాశురంలో పరమాత్మను స్తుతించే పాశురపదం అర్థంతో వ్రాయండి.

జ. 3వ పాశుర ములో పరమాత్మ ను స్తుతించే పాశురపదం "నన్గళ్ వానవర్ ఈశనై" - మనకును, నిత్యసూరులకు స్వామి యైన శ్రియఃపతి.



# తి.మొ.(3-9-4), తి.మొ.(3-9-5)

**ప్రశ్నలు & జవాబులు**

196. ఇవ్వడంలో ఉండే ఆ మూడుదోషాలేమిటి? అటువంటి దోషాలు లేనివాడు, కొఱత లేనివాడు ఎవరు?

జ. ఇవ్వడంలో ఉండే మూడు దోషాలు
(1) దేశ, కాల, పాత్రలు చూచి ఇవ్వటం,
(2) ఇచ్చే వాడునేను కనుక ఇస్తున్నాను అనుకోవటం,
(3) పుచ్చుకున్నారు ఇచ్చినవారికి ప్రత్యుపకారము చేయాలి అనుకోవటం
ఇటువంటి దోషాలు కొఱత లేనివాడు శ్రీమన్నారాయణుడు.

197. సర్వేశ్వరుని కీర్తిస్తే లభించే ఆ రెండు ఫలితములు ఏమిటి?

జ. సర్వేశ్వరుని కీర్తిస్తే తనతో సమానమైన మోక్షము మరియు జన్మరాహిత్యము లేకుండా చేస్తారు.

198. ఈరోజు గుణానుభవం నుండి మనం ________ గురించి ఆచరణ పర్యంతం అవలంబించాలి అని తెలుసుకున్నాము.

జ. ఈరోజు గుణానుభవము నుండి మనము దానము ఎలా ఇవ్వాలి అనేది శ్రీకృష్ణా పరమాత్మ ను అనుసరించటం గురించి అచరణ పర్యంతము అవలంబించాలి అని తెలుసుకున్నాము.

199. "పులవీర్ గాళ్" అంటే అర్థమేమిటి?

జ. "పులవీర్ గాళ్" అంటే విశేషజ్ఞులారా (కవిశ్రేష్ఠులారా) అని అర్థం.



# తి.మొ.(3-9-6), తి.మొ.(3-9-7)

**ప్రశ్నలు & జవాబులు**

**200.** మనం ఎవర్ని స్తుతించినా చివరికి ఆ స్తుతులు ఎవరికి చెందుతాయి?

**జ.** మనము ఎవర్ని స్తుతించినా చివరికి ఆస్తుతులు అన్ని పరాత్పరుడు శ్రీమన్నారాయణునికి చెందుతాయి.

**201.** దానమివ్వడంలో ఔదార్యము ఎలా ఉండాలి?

**జ.** దానమివ్వడంలో ఔదార్యము ఎలా ఉండాలి అంటే మేఘము వలె ఏప్రయోజనం కోరకుండా ఉండాలి.

**202.** "సర్వదేవ నమస్కారమ్ _______ ప్రతిగచ్ఛతి"


**జ.** "సర్వదేవ నమాస్కారము కేశవం ప్రతిగచ్ఛతి".

**203.** 6వ పాశురంలో పరమాత్మను ఏమని సంభోదిస్తున్నారు? (పాశురపదం, అర్థము వ్రాయండి).

**జ.** 6వ పాశురంలో పరమాత్మ ను శెమ్మిన్ శుడర్ ముడి - చక్కగా ప్రకాశించుచున్న తేజోమయమైన కిరీటముగల ఎన్ తిరుమాలుక్కు - నాశ్రియఃపతి అని సంభోదించారు.

**204.** 6వ పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావించిన పూర్వాచార్యులెవరు?

**జ.** 6వ పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులు స్వామి ఎంబార్లు.



## తి.మొ.(3-9-8), తి.మొ.(3-9-9)

**ప్రశ్నలు & జవాబులు**

**205.** ఈ శొన్నాల్ తి.మొ.లో నప్పిన్నైపిరాట్టి గురించి అనుగ్రహించిన పాశురసంఖ్య తెలుపండి.

**జ.** ఈ శొన్నాల్ తి.మొ.లో నప్పినైపిరాట్టి గురించి అనుగ్రహించిన పాశురసంఖ్య ఏనిమిది.

**206.** పరమపదాన్ని ఏ విధంగా సంభోదించారు? పాశురపదం వ్రాయండి.

**జ.** పరమపదానికి పాశురపదం వానవర్ నాట్టైయుమ్ - నిత్యసూరుల యొక్క దేశమైన పరమపదము.

**207.** 8,9 పాశురాలలో పరమాత్మ తిరునామములు వ్రాయండి.

**జ.** 8వ పాశురంలో పరమాత్మను పిన్నైక్కు మణాళనై - నప్పిన్న వల్లభుని.
9వ పాశురంలో పరమాత్మను ఆళిప్పిరాన్ - సుదర్శనము గలవాడునైన స్వామి (చక్రధారుడు).



## తి.మొ.(3-9-8), తి.మొ.(3-9-9)

**ప్రశ్నలు & జవాబులు**

208. "వీడుమ్ తరుమ్ నిన్టు నిన్ట్" లో మూడు అర్ధాలు ఏమిటి?

జ. "వీడుమ్ తరుమ్ నిన్టు నిన్ట్" లో
1వ అర్ధం పరమపదాన్నిచ్చి కూడా అయ్యో వీనికి నేనేమి చేయలేక పోయేనే అని చింతిస్తూ అలా ఉండిపోయారు,
2వ అర్ధం క్రమక్రమంగా ఐహిక సుఖాలనిచ్చి మోక్షన్ని కూడా ప్రసాదిస్తాడు,
3వ అర్ధం ముందుగా బాహ్యసుఖాలు ఇచ్చి తరువాత అంతరసుఖాలు ఇస్తారు స్వామి.



## తి.మొ.(3-9-10), తి.మొ.(3-9-11)

**ప్రశ్నలు & జవాబులు**

209. "ఇవ్వుడల్ నీజ్గిప్పోయ్", "శన్మమ్ కఌిప్పాన్" అంటే ఏమిటి?
జ. "ఇవ్వుడల్ నీజ్గిపోయ్" - ఈ శరీరము విడిచిపోయి, శన్మమ్ కళిప్పాన్ -ఈ సంసారమును పోగొట్టుటకై.

210. ఆళ్వార్లు ఎవరికి కవిని అంటున్నారు?
జ. ఆళ్వార్లు పరాత్పరుడు అయిన శ్రీమన్నారాయణునికె ఆస్థాన కవిని అంటున్నారు.

211. ఈ తి.మొ. సేవించినవారికి లభించే ఫలితమేమిటి?
జ. ఈ తి.మొ.సేవించినవారికి భగవదితరులను కీర్తించడానికి తగిననీచజన్మ కలుగదు అని ఫలితం చెప్పేరు.

212. "ఏఌుమ్ పెరుమ్ పుకఌ్" అంటే అర్ధమేమిటి? ఈ పాశురంలో ఎన్నిసార్లు వచ్చింది?
జ. "ఏఌుమ్ పెరుమ్ పుకఌ్" అంటేతగియున్న మిక్కిలి కీర్తి గలవాడును అని అర్థం. ఈ పదం ఈ పాశురము లో నాలుగుసార్లు వచ్చింది.

**తి.మొ.(3-9) శొన్నాల్ విరోదమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=XxHM3ITesSQ&list=PLaXO6I4dXRbnUxfVbMYjMdbaASdAYLncQ&index=1
**తి.మొ.(3-9) శొన్నాల్ విరోదమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/watch?v=XxHM3ITesSQ&list=PLaXO6I4dXRbnUxfVbMYjMdbaASdAYLncQ



# తి.మొ.(3-10) శన్మమ్ పలపల పాశురాలు

*1. శన్మం పల పల శెయిదు వెళిప్పట్టు । శంగొడు శక్కరం విల్ ।
ఒణ్మై ఉడైయ ఉలక్కై యొళ్ వాళ్ । తండు కొండు పుళ్ళూరుందు ॥ ఉలగిల్
వన్మై ఉడైయ అరక్కరై(ర్) । అశురరై మాళ ప్పడై పొరుద ।
నన్మై ఉడై అవన్ శీర్ పరవర పెర్ట్ర । నానోర్ కుఱై విలనే ॥ (2) 3220
2. కుఱై విర్ట్రిడం కడల్ కోళ్ అరవు ఏరి । తన్ కోల శెం తామఱై క్కణ్ ।
ఉఱై పవన్ బోల ఓర్ యోగు పుణరంద । ఒళి మణివణ్ణన్ కణ్ణన్ ॥
కఱై అణి మూక్కుడై ప్పుళ్ళై క్కడావి । అశురరై కాయంద అమ్మాన్ ।
నిఱై పుగఙ్* ఏత్తియుం పాడియుం ఆడియుం । యానొరు ముట్టిలనే ॥
3. ముట్టిల్ పల్ పోగత్తు ఒరు తని నాయగన్ । మూవులగుక్కు ఉరియ ।
కట్టియై తేనై అముదై । నల్ పాలై క్కనియై కరుంబు తన్నై ॥
మట్టు అవిఙ్* తణ్ణం తుఙా*య్ ముడియానై వణంగి । అవన్ తిరత్తు
ప్పట్ట పిన్నై । ఇఱై యాగిలుం । యాన్ ఎన్ మనత్తు ప్పరివిలనే ॥
4. పరివిన్రి వాణనై కాత్తుమెన్రు । అన్రు పడై యొడుం వందు ఎదిరింద ।
తిరిపురం శెర్ట్ర వనుం మగనుం । పిన్నుం అంగియుం పోర్ తొలైయ ॥
పొరు శిఱై ప్పుళ్ళై క్కడావియ । మాయనై ఆయనై పొన్ శక్కరత్తు
అరియినై । అచ్చుదనై పర్ట్రి । యానిఱై ఏనుం ఇడరిలనే ॥

5.  ఇడరిన్ఱియే  ఒరునాళ్ ఒరుపోజ్* దిల్ । ఎల్లా ఉలగుం కజి*య ।
పడర్ పుగజ్* పార్తనుం వైదికనుం । ఉడన్ ఏఱత్తిణ్ తేర్ క్కడవి ॥
శుడర్ ఒళియాయ్ నిన్ఱ తన్నుడై చోదియిల్ । వైదికన్ పిళ్ళైగళై ।
ఉడలొడుం కొండు కొడుత్తు అవనై పఱ్ఱి । ఒన్ఱుం తుయరిలనే ॥
6. తుయరిల్ శుడరొళి తన్నుడై చ్చోది । నిన్ఱ వణ్ణం నిఱ్కవే ।
తుయరిల్ మలియుం మనిశర్ పిఱవియిల్ తోన్ఱి । క్కణ్ కాణ వందు ॥
తుయరంగళ్  శెయిదు తన్ దైవనిలై । ఉలగిల్ పుగ ఉయిక్కుం అమ్మాన్ ।
తుయరమిల్ శీర్ కణ్ణన్ మాయన్ పుగజ్* తుఱ్ఱి । యానోర్ తున్బం ఇలేనే ॥
7. తున్ బముం ఇన్ బముం  ఆగియ । శెయ్ వినైయాయ్ ఉలగంగుళు మాయ్ । *11. కేడిల్ విజు* పుగజ్* కేశవనై । కురుగూర్  చడగోపన్  శొన్న ।
ఇన్బమిల్ వెం నరకాగి । ఇనియ నల్వాన్  శువర్గం గళుమాయ్ ॥
మన్ పల్ ఉయర్ గళుమాగి । పలపల  మాయ మయక్కు క్కళాళ్ ।
ఇన్బురుం ఇవ్విళై యాట్టు ఉడైయానై పెఱ్ఱు । ఏదుం అల్లల్ ఇలనే ॥
8. అల్లలిల్ ఇన్బం అళ విరందు  ఎంగుం । అజ*గు అమర్ శూజ్* ఒళియన్ ।
అల్లిమలర్ మగళ్ పోగ మయక్కు క్కళ్  ఆగియుం । నిఱ్కుం అమ్మాన్ ॥
ఎల్లైయిల్  జ్ఞానత్తన్  జ్ఞాన మహాదే కొండు । ఎల్లా క్కరు మంగళుం శెయ్ ।
ఎల్లైయిల్ మాయనై క్కణ్ణనై తాళ్ పఱ్ఱి । యానోర్ తుక్కమిలనే ॥

9. తుక్కమిల్ జ్ఞాన చ్చుడ రొళిమూర్తి । తుజా*య లంగళ్ పెరుమాన్ ।
మిక్క పల్ మాయంగళాల్  వికిర్ దం శెయిదు । వేండుం ఉరువు కొండు ॥
నక్కపిరానోడు  అయన్ ముదలాగ । ఎల్లారుం ఎవైయుం । తన్నుళ్
ఒక్క ఒడుంగ విజుం*గ వల్లానై పెఱ్ఱు । ఒన్ఱుం తళర్వు ఇలనే ॥
10.  తళర్విన్ఱియే  ఎన్ఱు మెంగుం పరంద । తని ముదల్ జ్ఞాన మొన్ఱాయ్ ।
అలవుడై ఐంబులంగళ్  అఱియా వగై యాల్ । అరువాగి నిఱ్కుం ॥
వలరొళి ఈశనై మూర్తియై । పూదంగళ్  ఐందై ఇరుశుడరై ।
కిళరొళి మాయనై క్కణ్ణనై తాళ్ పఱ్ఱి । యాన్ ఎన్ఱుం కేడిలనే ॥
పాడల్ ఓరాయి రత్తుళ్ । ఇవైయుం ఒరుపత్తుం పయిఱ్ఱి వల్లార్ గట్కు ॥ అవన్
నాడు నగరముం నన్గుడన్ కాణ । నలనిడై ఊర్తి పణ్ణి ।
వీడుం పెరుత్తి త్తన్ మూ ఉలగుక్కుం తరుం । ఒరు నాయగమే ॥  (2) 3230

## తి.మొ.(3-10) అవతారిక, తి.మొ.(3-10-1), తి.మొ.(3-10-2)

**ప్రశ్నలు & జవాబులు**

213. పరమాత్మ యొక్క పంచాయుధాలను వాటి తిరునామములతో, పాశుర పదములతో సహా వ్రాయండి.

జ. పరమాత్మ యొక్క పంచాయుధాలు వాటి తిరునామములు చ్చక్గొడు - శంఖత్తాళ్వాన్ (శంఖం) శక్కరమ్-సుదర్శనము విల్ -శార్ఙ్గమనెడిధనస్సు వాళ్- నందకము అనెడి ఖడ్గం తణ్డు -కౌమోదకిఅనే గద.

214. "కట్టై అణి మూక్కుడైపుళ్ళై" అనగా ఏమిటి?


జ. "కట్టై అణి మూక్కుడైపుళ్ళై" అంటే ముక్కుపై అందమైన మచ్చ ఉన్న పక్షి.

215. పర్యంకమైన ఆదిశేషుని యొక్క మూడు లక్షణాలేమిటి?

జ. పర్యంకమైన ఆదిశేషుని యొక్క మూడు లక్షణాలు
(1)మృదుత్వం,
(2)చల్లదనము,
(3)పరిమళము.

216. శ్రియఃపతి ఎందుకు అనేక అవతారాలలో ఆవిర్భవించాడు?

జ. శ్రియఃపతి ఆశ్రితులయందు వాత్సల్యంతో ఇచ్ఛామాత్రంగా అనేక అవతారాలలో ఆవిర్భావించాడు మనము ఎన్ని జన్మలు ఎత్తైమా అన్ని జన్మలలోనూ వెంటడించి వెంటడించి ఉజ్జీవింపచేయడానికి పరమాత్మ కూడ అనేక అవతారాలో ఆవిర్భవించాడు.



**ప్రశ్నలు & జవాబులు**

**217.** పరమాత్మ భోగ్యత్వాన్ని వర్ణిస్తూ ఆళ్వార్లనుగ్రహించిన షడ్రస ఉపమానములు ఏమిటి? (పాశురపదాలు - వాటి అర్ధాలు వ్రాయండి)

**జ.** పరమాత్మ భోగ్యత్వాన్ని వర్ణిస్తూ ఆళ్వార్లు అనుగ్రహించిన షడ్రుస ఉపమానములు,


| | |
|---|---|
| (1) కట్టియై-బెల్లం | (4) పాలై-పాలు |
| (2) త్తేనై-తేనె | (5) క్కనియై-పండు |
| (3) అముత్తై-అమృతము | (6) క్కరుమ్బు - చెఱకురసము. |

**218.** నేటి గుణానుభవం ద్వారా మనం అవలంబించవలసిన అనుష్ఠానం ఏమిటి?

**జ.** నేటిగుణానుభవము ద్వారా మనము అవలంబించవలసిన అనుష్ఠానము ఆళ్వార్లు ఎలా అయితే పరమాత్మ ను నమ్మి ఉన్నరో అలా మనము కూడ స్వామి దుఃఖము ఇచ్చిన ఆనందము ఇచ్చిన పరమాత్మ అనుగ్రహంగా భావించి సంతోషంగా స్వీకరించాలి.

**219.** 3వ పాశురంలో సర్వేశ్వరుని అడైయాళమ్ (గుర్తు) ఏమిటి? (కిరీటపరంగా).

**జ.** 3వ పాశురంలో సర్వేశ్వరుని అడైయాళము తేనేలు స్రవించే చల్లని అందమైన తులసిని కిరిటంగా ధరించిన స్వామి.



## తి.మొ.(3-10-3), తి.మొ.(3-10-4)

**ప్రశ్నలు & జవాబులు**

**220.** 4వ పాశురంలో అనుగ్రహించిన పరమాత్మ దివ్య చేష్టితములను తెలుపు రెండు వృత్తాంతములు ఏవి?

**జ.** 4వ పాశురంలో పరమాత్మ దివ్య చేష్టితము లను తెలుపు రెండు వృత్తాంతములు
(1) బాణాసురవధ,
(2) త్రిపురాంతకుని వధ.

**తి.మొ.(3-10) శన్మమ్ పలపల పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=Xkn4wQI8HvU&list=PLaXO6I4dXRbn5Sxb1OP8IIane9CQjQ8-g&index=1

**తి.మొ.(3-10) శన్మమ్ పలపల పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/watch?v=Xkn4wQI8HvU&list=PLaXO6I4dXRbn5Sxb1OP8IIane9CQjQ8-g




బాణాసురునికి అభయమిచ్చినది ఎవరు? చివరికి ఏమైంది??
ఆశ్రితులను రక్షించేది ఎవరు? మనకు అసలైన రక్షకులెవరు??!!

శన్మమ్ పలపల తి.మొ.లో
తి.మొ.(3-10-3)పాశురంలో "ప్రతిబంధకములు లేని అనేక విధములైన భోగములు కల సాటిలేని ముఖ్య కారణభూతుడు, ముల్లోకాలకీ తగినవాడు, విలక్షణమైన పటికబెల్లం- తేనె- అమృతము- పాలు- పక్వఫలము- చెరకు అయినవాడు, తేనె స్రవించే చల్లని అందమైన తులసిని కిరీటంగా ధరించిన స్వామికి నమస్కరించి, ఆయన వద్దకు చేరిన తర్వాత నేను నా మనసులో కొంచెమైనా దుఃఖము లేనివాడినయ్యాను" అంటూ తృప్తులగుచున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(3-10-4)పాశురంలో "శ్రమలేకుండా బాణాసురుని కాపాడుతానని, ఆనాడు ఆయుధములతో వచ్చి ఎదిరించిన త్రిపురాసుర సంహారి అయిన రుద్రుడును, వాని కుమారుడైన కుమారస్వామియును మరియు అగ్ని కూడా యుద్ధమందు ఓడిపోవునట్లు యుద్ధము చేయుచున్న... రెక్కలు కల గరుడుని నడిపించిన ఆశ్చర్యభూతుడు, గొల్లవాడు స్పృహణీయమైన చక్రాయుధము ధరించినవాడు, శత్రువులను జయించినవాడు, (ఆశ్రితులను విడువని) అచ్యుతుడు అయిన స్వామిని పొందిన నేను కొంచెమైనను దుఃఖమును లేనివాడను" అంటూ ఆనందపడుతున్నారు ఆళ్వార్లు.



## తి.మొ.(3-10-5), తి.మొ.(3-10-6)

### ప్రశ్నలు & జవాబులు

221. ఆళ్వార్లు 5,6 పాశురములలో శ్రీకృష్ణపరమాత్మ యొక్క _______, _______ అనుగ్రహించారు.

జ. అఘటిత ఘటనా సామర్థ్యాన్ని, ఈశ్వరత్వాన్ని ప్రకాశింపచేస్తూనే సౌలభ్యాన్ని.

222. 5వ పాశురంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

జ. పరాశర భట్టర్.

223. బ్రాహ్మణపుత్రులు పుట్టగానే ఎలా మరణిస్తున్నారు? ఏమౌతున్నారు?

జ. లక్ష్మీదేవికి శ్రీకృష్ణ రూపంతో పరమాత్మని సేవించాలని ఆశపడి బ్రాహ్మణ పుత్రులను పరమపదానికి తీసుకొనివెళ్ళింది. అందువల్లనే మరణిస్తున్నారు. వీరికి రుచి ఉండి వెళ్ళలేదు కనుక వీరు మళ్ళీ కృష్ణ పరమాత్మ తో తిరిగి వచ్చారు. లక్ష్మీదేవి కలిగిన చిలిపి ఆలోచన వల్ల ఇలా జరిగింది.

224. శ్రీకృష్ణపరమాత్మ ________ ను తన ఆయుధములతోను, _______ ను తన నేత్రసౌందర్యముతోను వశపరచుకుంటాడు.

జ. ప్రతికూలురను తన ఆయుధంతో అనుకూలురను తన నేత్ర సౌందర్యంతో శ్రీ కృష్ణ పరమాత్మ వశపరచుకుంటాడు.






THIRUVAIMOZHI 3-10
SANMAMPALAPALA

బ్రాహ్మణపుత్రులు పుట్టగానే ఎలా మరణిస్తున్నారు? ఏమౌతున్నారు??
శ్రీకృష్ణ పరమాత్మ యొక్క అఘటితఘటనాసామర్థ్యం, సౌలభ్యం తెలిపే పాశురాలను సేవిద్దామా!

శన్మమ్ పలపల తి.మొ.లో
తి.మొ.(3-10-5)పాశురంలో "శ్రమ లేకుండా ఒకేరోజు ఒకేసమయంలో సమస్తలోకాలను దాటి, విస్తారమైన కీర్తి కల అర్జునుడు, వైదిక బ్రాహ్మణుడు తనతో కలసి రథమును అధిరోహించగా ధృఢమైన రథాన్ని నడిపి, తన నివాసస్థలమైన పరమపదములో ఉన్న బ్రాహ్మణపుత్రులను శరీరంతో కూడా తీసుకువచ్చి ఇచ్చినవానిని(కణ్ణన్ ను) ఆశ్రయించి, ఏమాత్రమూ దుఃఖము లేనివాడను అయ్యాను" అంటూ తృప్తులగుచున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(3-10-6)పాశురంలో "దోషమే లేని ప్రకాశవంతమైన తన నిరవధికతేజోరూప దివ్య మఙ్గళతిరుమేని ఉండగా.. దుఃఖములోనే మగ్గుతున్న మనుష్యుల యొక్క జన్మమందు మన కంటికి కనపడే విధంగా వచ్చి అవతరించి, (ఆశ్రితుల శత్రువులకు) బాధను కలుగచేసి, తనయొక్క ఈశ్వరత్వమును లోకమందు ప్రకాశింప చేస్తున్న స్వామి, అఖిలహేయ ప్రత్యనీక కళ్యాణగుణాకరుడు, ఆశ్చర్యభూతుడు అయిన శ్రీకృష్ణపరమాత్మ యొక్క కీర్తిని అనుభవించిన నేను ఏవిధమైన దుఃఖమూ లేనివాడను" అంటూ ఆనందపడుతున్నారు ఆళ్వార్లు.



PASURAM 5, 6



KANNAN







ARJUNA, KRISHNA , BRAHMIN STORY





## తి.మొ.(3-10-7), తి.మొ.(3-10-8)

### ప్రశ్నలు & జవాబులు

**225.** 8వ పాశురంలో ఆళ్వార్లు ఎవరిని ఆశ్రయించడం వలన తనకు దుఃఖమే లేదు అని ఆనందించారు?

**జ.** సృష్టి, లయం చేసేటటువంటి వాడు, సమస్త జగత్ వ్యాపారాలు చేసేవాడు, నియమనం చేసేవాడు, రక్షకుడు, పరాత్పరుడు అయిన శ్రీ కృష్ణ పరమాత్మ యొక్క శ్రీపాదములను ఆశ్రయించడం వల్ల తనకు దుఃఖమే లేదని ఆనందించారు ఆళ్వార్లు.

**226.** స్వర్గ-నరకములకు 7వ పాశురంలో ప్రయోగించిన విశేషణములేమిటి? (పాశురపదములు-అర్థములు వ్రాయండి).

**జ.** 7వ పాశురములో ఇనియనల్ వాన్ శువర్ క్కజ్గళుమాయ్ - భోగ్యమైన శ్రేష్ఠమైన ఉన్నత స్వర్గనిర్వాహకుడు. ఇన్బమిల్ వెన్నరకం-సుఖమే లేని క్రూరమైన నరకం.

**227.** 8వ పాశురంలో తాయార్లను సూచించే పాశురపదమేది? (అర్థంతో సహా వ్రాయండి)

**జ.** 8వ పాశురములో తాయర్లను సూచించే పాశురపదము అల్లిమలర్ మకళ్- తామరపూవే తనకు నివాసంగా కలిగిన లక్ష్మీ పిరాట్టి.

**228.** "కృష్ణ" అంటే అర్థమేమిటి?

**జ.** "కృష్ణ" అంటే 'కృష్' అంటే అధికమని 'ణ' అంటే ఆనందమని అర్థము అధికమైన ఆనందము గలవాడు.



## తి.మొ.(3-10-9), తి.మొ.(3-10-10), తి.మొ.(3-10-11)

### ప్రశ్నలు & జవాబులు

**229.** త్రివిధకారణములు ఏమిటి? 10వ పాశురంలో వాటిని సూచించు పాశురపదములను వ్రాయండి.

**జ.** త్రివిధ కారణములు
(1) ఉపాదానకారణము - పాశురపదము "మొతల్" అంటే మొదటిది అని అర్థం,
(2) నిమిత్తకారణము - పాశురపదము "తని" అంటే ఒంటరి అని అర్థం,
(3) సహకారి కారణం - పాశురపదము "ఒన్ను" అంటే ఒకటి అని అర్థం. మూడు కారణములు పరమాత్మయే అయి సృష్టిచేశారు.

**230.** 9వ పాశురంలో రుద్రుని ఏమని సంభోదించారు ఆళ్వార్లు?

**జ.** 9వ పాశురములో నక్కపిరానోడు - దిగంబరుడైన రుద్రుడు అని సంభోదించారు ఆళ్వార్లు.

**231.** "పృథివ్యాది పంచకము" అంటే ఏమిటి?

**జ.** "పృథివ్యాది పంచకము" అంటే పృధ్వి - భూమి, అప్పు - నీరు, తేజు -అగ్ని, వాయు - గాలి, ఆకాశము - ఆకాశము.

**232.** 11వ పాశురములో "నలనిడై" అంటే ఏమిటి?

**జ.** 11వ పాశురములో "నలనిడై" అంటే శేషత్వమనెడి సంపత్తు యొక్క నడుమ అని అర్థం.



భాగవతుల సంతోషం కోసం మాకు తోచిన ఈ కైంకర్యాన్ని మీకు సమర్పిస్తున్నాము. ఏమైన తప్పులు ఉంటే మావిగా భావించి, ఒప్పులు ఉంటే పద్మజ అమ్మగారివిగా భావించి, మీ యొక్క సహకారాన్ని మాకు అందించి, మమ్మల్ని ఆశీర్వదించండి.

*- Bhavana Lakshmi Chunduru & Vamsidhar Chunduru*